

ఫిలింనగర్ బస్తీల్లో ఇంటింటికీ ప్రచారంలో పాల్గొన్న బీఆర్ఎస్ అభ్యర్థి దానం నాగేందర్




ఫిలింనగర్ బస్తీలో స్థానికులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ అభ్యర్థి దానం నాగేందర్

# మరోసారి ఆశీర్వదించండి

- ఎట్లుండే ఫిలింనగర్ బస్తీలు.. ఇప్పుడు ఎట్లయ్యాయి..
- కోట్లాది రూపాయలతో అభివృద్ధి చేశాం
- బీఆర్ఎస్ అభ్యర్థి దానం నాగేందర్

బంజారాహిల్స్,నవంబర్ 18: పదేండ్ల క్రితం ఫిలింనగర్ బస్తీలు ఎట్లుండే..బీఆర్ఎస్ పాలనలో జరిగిన అభివృద్ధి పనుల తర్వాత ఎట్లయింది.. అని ప్రతి ఒక్కరూ ఆలోచించి ఓటేయాలని ఖైరతాబాద్ నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి దానం నాగేందర్ కోరారు. జూబ్లీహిల్స్ డివిజన్ ఫిలింనగర్‌లోని పలు బస్తీల్లో శనివారం దానం నాగేందర్, బీఆర్ఎస్ నియోజకవర్గం సీనియర్ నేత మన్నె గోవర్ధన్‌రెడ్డి. స్థానిక కార్పొరేటర్ వెల్దండ వెంకటేశ్‌తో కలిసి ప్రచారం నిర్వహించారు. మాగంటి కాలనీలో ఇంటింటికీ వెళ్లి మరోసారి ఓటేయాలంటూ అభ్యర్థించారు. అనంతరం గౌతమ్‌నగర్‌లో ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్‌లో దానం నాగేందర్ మాట్లాడుతూ..పదేళ్ల క్రితం ఫిలింనగర్ బస్తీల్లో ఎక్కడ చూసినా డ్రైనేజీ పొంగిపొర్లుతూ ఉండేదని, గతుకుల రోడ్లతో స్థానికులు ప్రత్యక్ష నరకం చవిచూసేవారని గత ఐదేళ్లలో వందల కోట్ల వ్యయంతో ఫిలింనగర్ 18 బస్తీల్లో సమస్యలను పరిష్కరించానన్నారు. ప్రధాన రహదారులతో పాటు అనేక బస్తీల్లోని అంతర్గత రోడ్లను కూడా కొత్తగా వేయడంతోపాటు డ్రైనేజీలైన్ల సామర్థ్యాన్ని పెంచడంతో అనేక బస్తీల్లో ఇబ్బందులు తగ్గిపోయాయన్నారు. పేదలకు డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు, గృహలక్ష్మి పథకాల కింద పెండింగ్‌లో ఉన్న వారికి ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే వాటిని అందజేస్తామని హామీ ఇచ్చారు. మహిళల కోసం కొత్తగా సౌభాగ్యలక్ష్మి పథకం కింద రూ.3వేల చొప్పున ఆర్థిక సాయం అందించనున్నామని, రూ.400కే గ్యాస్ సిలిండర్‌ను అందిస్తామని, రేషన్ కార్డులు కలిగి ఉన్న వారందరికీ సన్నబియ్యం అందిస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ చెప్పే మాయమాటలు నమ్మితే మోసపోవడం ఖాయమని, కర్నాటకలో ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ ఇక్కడకు వచ్చి నీతులు చెబుతున్నారని పేర్కొన్నారు. పేదల కష్టాలు తెలిసిన బీఆర్ఎస్‌కే మరో సారి ఓటేయాలని కోరారు. అనంతరం దుర్గాభవానీనగర్, భగత్‌సింగ్ కాలనీలలో ఇంటింటి ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మామిడి నర్సింగరావు, ఆవుల రాజన్న, ఆకుల రాజు, ఎల్లయ్య, హనుమమ్మ,కాటూరి రమేశ్, వెంకటస్వామి, అబ్దుల్ ఘనీ, కిరణ్, రాములు నగేశ్ సాగర్ పాల్గొన్నారు.



గౌతమ్‌నగర్ చౌరస్తాలో కార్నర్ మీటింగ్‌లో పాల్గొన్న బీఆర్ఎస్ అభ్యర్థి దానం నాగేందర్, మన్నె గోవర్ధన్‌రెడ్డి

## బీఎస్సీ అగ్రికల్చర్ కోర్సుకు దరఖాస్తుల ఆహ్వానం

ఖైరతాబాద్, నవంబర్ 18 : బీఎస్సీ అగ్రికల్చర్ కోర్సులో దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని ఏకేఎస్ యూనివర్సిటీ రాష్ట్ర కోఆర్డినేటర్ సాంబశివ యాదవ్ తెలిపారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో కోర్సుకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా అగ్రికల్చర్ బీఎస్సీ కోర్సుకు డిమాండ్ ఉందని, తమ యూనివర్సిటీలో వంద శాతం రుణ సదుపాయంతో కోర్సు చేసేందుకు అవకాశం ఉందన్నారు. ఎంపీసీ, బైపీసీ చేసిన విద్యార్థులు అర్హులని తెలిపారు. భారత ప్రభుత్వ ఐకార్ ఆమోదిత కళాశాలలో నాలుగేండ్ల ఈ కోర్సును పూర్తి చేస్తే వ్యవసాయ శాఖ, ఆ రంగంలో మెరుగైన అవకాశాలు ఉన్నాయన్నారు.




పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న సాంబశివ యాదవ్, మురళీ రెడ్డి తదితరులు

# ఓట్ల కోసం వస్తే ప్రతిపక్షాలను ప్రశ్నించండి



సభలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ అభ్యర్థి దానం నాగేందర్

ఖైరతాబాద్, నవంబర్ 18 : రాష్ట్ర చరిత్రలోనే తొలిసారిగా 18 ఏండ్లు నిండిన ప్రతి ఆడపడుచుకు వచ్చే మార్చి నెల నుంచి సౌభాగ్య లక్ష్మి పథకం కింద నెలకు రూ.3వేలు అందుతాయని ఎమ్మెల్యే దానం నాగేందర్ తెలిపారు. కార్పొరేటర్, జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యురాలు వనం సంగీత యాదవ్ ఆధ్వర్యంలో సోమాజిగూడ బీఎస్‌మక్తాలో ఏర్పాటు చేసిన ప్రజా ఆశీర్వాద సభలో ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే దానం మాట్లాడుతూ ఎన్నికలు రాగానే కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థులు ఇంటి వద్దకు వచ్చి అది చేస్తాం, ఇది చేస్తామని చెబుతారని, వారికి తొమ్మిదిన్నరేండ్లలో కేసీఆర్ చేసి అభివృద్ధిని చూపించి సమాధానం చెప్పాలన్నారు. కాంగ్రెస్, బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఇలాంటి పథకాలు ఉన్నాయా అని ప్రశ్నించాలన్నారు. ముచ్చటగా మూడో సారి రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని, సీఎం కేసీఆర్ హ్యాట్రిక్ ముఖ్యమంత్రిగా సేవలందిస్తారని తెలిపారు. ప్రతిపక్ష నాయకులు ఇచ్చే రూ.300, రూ.500లకు ఆశపడితే బృహత్తరమైన పథకాలు అందకుండా పోతాయని, ఆ పార్టీలను దూరం పెట్టాలన్నారు. మాజీ కార్పొరేటర్ మహేశ్ యాదవ్, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు ఎస్కె అహ్మద్, ప్రధాన కార్యదర్శి పి. నాగరాజు, ఉత్తమ్ జగన్, ఆనంద్ గౌడ్, రజినీ, గయాజుద్దీన్, సలావుద్దీన్, యూనిస్ పాల్గొన్నారు.

## దానంకు భారీ మెజార్టీ ఖాయం



ఖైరతాబాద్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ అభ్యర్థి దానం నాగేందర్‌కు అత్యధికంగా జూబ్లీహిల్స్ డివిజన్‌లో మెజార్టీ వస్తుందని జూబ్లీహిల్స్ కార్పొరేటర్ వెల్దండ వెంకటేశ్ అన్నారు. శనివారం ఫిలింనగర్ బస్తీలలో వెల్దండ వెంకటేశ్ ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వస్తే ప్రవేశపెట్టనున్న పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. రానున్న ఎన్నికల్లో కచ్చితంగా ఖైరతాబాద్ నియోజకవర్గంలో గులాబీ జెండా ఎగురవేయడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. –ఖైరతాబాద్,నవంబర్18

## నారాయణగూడలో ఫ్లాగ్‌మార్చ్

హిమాయత్‌నగర్,నవంబర్18: ప్రతి పౌరుడు ప్రశాంతమైన వాతావరణంలో ఈ నెల 30న జరిగే పోలింగ్‌లో ఓటు హక్కును వినియోగించుకోవాలని సుల్తాన్ బజార్ ఏసీపీ బాల గంగిరెడ్డి, నారా యణగూడ పోలీస్‌స్టేషన్ ఇన్‌స్పెక్టర్ చంద్రశేఖర్ ప్రజలకు సూచిం చారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో శనివారం పీఎస్ పరిధిలోని హిమాయత్‌నగర్, దత్తానగర్, జనార్దన్‌బాడ,గాంధీ కుటీర్,నారా యణగూడ తదితర ప్రాంతాల్లో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సున్నిత,అతి సున్నిత ప్రాంతాలను గుర్తించి ఆయా పోలింగ్ బూత్‌ల వద్ద భారీ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.40 పోలింగ్ బూత్‌లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా పటిష్టమైన చర్యలు తీసుకుం టున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో డీఐ నాగార్జున,ఎస్సైలు నరేశ్‌కుమార్,షఫీ,వెంకటేశ్,శిరీష పాల్గొన్నారు.

## విజయశాంతి రాజకీయ అజ్ఞాని

ఖైరతాబాద్, నవంబర్ 18 : ప్రస్తుత కాంగ్రెస్ నాయకురాలు విజయశాంతి అహంకారపూరితమైన మాటలు మానుకోవాలని హైదరాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ ప్రసన్న రామ్మూర్తి అన్నారు. రాజకీయ భిక్షపెట్టిన ముఖ్యమంత్రి కేసీఆర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేయడం దురదృష్టకరమని, బీజేపీ, బీఆర్ఎస్ ఒక్కటేనని వ్యాఖ్యానించడం ఆమె అవివేకానికి నిదర్శనమన్నారు. ఎలాంటి రాజకీయ అనుభవం లేని విజయశాంతికి నాటి టీఆర్ఎస్‌లో అవకాశం కల్పించడంతో పాటు పదవులు కూడా ఇచ్చారన్నారు. అలాంటి వ్యక్తిపై నోటికొచ్చినట్లు మాట్లాడాన్ని మానుకోవాలని, విజయశాంతి వెంటనే బీఆర్ఎస్, సీఎం కేసీఆర్‌పై చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని కోరారు.

## హైదరాబాద్ ఫుడ్ ఫెస్టివల్ ప్రారంభం

బంజారాహిల్స్: నోరూరించే వంటకాలతో బంజారాహిల్స్ రోడ్ నెం 12లోని ఏఎన్ ప్యాలెస్‌లో 'హైదరాబాద్ ఫుడ్ ఫెస్టివల్' శనివారం ప్రారంభమైంది. నిజామీ రుచులను ఇష్టపడేవారి కోసం విభిన్నమైన వంటకాలు అందించేందుకు ఈ ఫుడ్ ఫెస్టివల్‌ను ఏర్పాటు చేశామని నిర్వాహకులు తెలిపారు. బిర్యానీ, ధమ్‌కా చికెన్, హలీమ్‌లతో సహా 28 వంటకాలు ఈ ఫుడ్ ఫెస్టివల్‌లో నెలరోజుల పాటు అందుబాటులో ఉంచనున్నామని ఏఎన్ రెస్టారెంట్స్ ఎండీ జాన్వీ నారంగ్ తెలిపారు.

## ఉపాధి అవకాశాలు కల్పించాలి

హిమాయత్‌నగర్ రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో పరిశ్ర మలను నెలకొల్పి దళితులకు ఉపాధి అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందని కన్ఫడరేషన్ ఆఫ్ ఆర్గనైజ్డ్ దళిత్ ఎంటర్ ప్రూనర్స్ రాష్ట్ర అధ్య క్షుడు సీఆర్ మునిస్వామి, సభ్యుడు శ్రావణ్‌కుమార్ తెలిపారు. శనివారం హైదర్‌గూడలోని ఎన్ఎస్ఎస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమా వేశంలో వారు మాట్లాడుతూ దళితుల కులవృత్తి అయిన లెదర్ ఇండస్ట్రీ కార్పొరేట్ శక్తుల చేతుల్లోకి వెళ్లిందని,మల్టీనేషనల్ కంపెనీలతో దళితులు పోటీ పడే పరిస్థితిలేదన్నారు.


**IN THE COURT OF THE HON'BLE CIVIL JUDGE, CHEVELLA, RANGA REDDY DISTRICT**
**O.S. No 462 OF 2021**

Between:
Smt. Chinnolla Mangamma .. Plaintiff
AND
Alampally Narsamma & others ...Defendants

To
D-6 Didugu Venkatadurga Madhavi Latha W/o Didugu Srinivas Rao, Aged about 46 years, Occ: House Wife, R/o H.No. 6-3-903/4/D, Somajiguda, Hyderabad. ..Defendant No.6
Take notice that my client Smt. Chinnolla Mangamma and others filed the above suit in O.S. No. 462 of 2021, which is pending before the Hon'ble Junior Civil Judge, Chevella, Ranga Reddy District, at Chevella. In this case, my clients sought the relief of partition and separate possession in respect of land in Sy.Nos., 35, (Ac. 00-06 guntas„ 44 (Ac. 00.06 guntas), 45, (Ac. 0-03 guntas), 84 (Ac. 2-28 guntas) 92 (Ac. 4-08 guntas), 93 ( Ac. 0-13 guntas) and 95 (Ac. 0-33 guntas) Total admeasuring Ac. 8-17 guntas, situated at Devarampally village, Chevella Mandal, Ranga Reddy District.,
In the above said suit you are arrayed as Defendant No. 6. The above said suit is posted on 21-11-2023 at 10.30 am., before the above said court for your appearance. Hence you are required to appear in the above said suit on the above said date and time either in person or through an advocate duly authorized by you.
Hence, this notice.
// BY ORDER OF THE COURT //
Sd/- **B. SURESH,** Advocate,
Opp: Government Guest House Chevella Court Road, Chevella. R.R. District.
Dated: 19-11-2023, Place : Chevella